మాయమాటలు నమ్మి మోసపోవద్దు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్

మొగుళ్లపల్లి: ఎన్నికల సమయంలో అధికార దాహం కోసం దళారు నాయకుల మాయ మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన జరిగిన బూత్, మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సొమ్ము కేంద్రానిదైతే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తామని అధిష్టానం ప్రకటించిందని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని మాయ మాటలు చెప్పిన కేసీఆర్ అధికారం వచ్చిన తరువాత చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పదవి కోసం పార్టీలు మారే నాయకుల మాటలు నమ్మద్దని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, సత్యపాల్ రెడ్డి, వెన్నం పల్లి పాపయ్య, చాడ రఘునాథరెడ్డి, దొంగల రాజయ్య, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి


ఏటూరునాగారం: ప్రచారం చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

ఏటూరునాగారం: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ప్రజల ఆర్థిక, సామాజిక ఎదుగుదలను పెంచుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని ఓటర్లు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం పట్టణ అధ్యక్షుడు ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, బెడిక రమేష్, కుమ్మరి చంద్రబాబు, కాకులమర్రి భాస్కర రావు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, కందగట్ల శ్రీనివాస్, అజ్మత్‌ఖాన్, పూజారి మాణిక్యం, ముంజ రాజేందర్, బాసాని శేఖర్. ఆకుల సాంబయ్య, నూతి రమేష్ , ఎర్రల ఎల్లయ్య, ఈసం స్వరూప, మాదరి రాంబాబు, దేపాక శ్రీరాములు జగదంపుల సమ్మయ్య, లాలు, నాగరాజు పాల్గొన్నారు.

శంకరాజుపల్లిలో..

బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శంకరాజుపల్లి సర్పంచ్ అనుముల శంకుంతల ముకుందరావు అన్నారు. శనివారం మండలంలోని శంకరాజుపల్లి గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో దేవలపల్లి సమ్మయ్య, నూకల లక్ష్మీనారాయణ ఉన్నారు.

క్లుప్తంగా

ఇద్దరిపై కేసు నమోదు

గణపురం: వాట్సాప్ గ్రూప్‌లో వ్యక్తి గత దూషణలు చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలోని చెల్పూర్ సమాచార గ్రూప్‌లో వ్యక్తి గత దూషణలకు సంబంధించిన అసభ్య పదజాలంతో కూడిన ఆడియో పోస్ట్ చేసినందుకు గాను ఎంజాల సురేష్, గ్రూప్ అడ్మిన్ జెట్టి కనకరాజులపై అదే గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వాట్సాప్ గ్రూపులలో ఎవరైనా దూషణలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు.

కాంగ్రెస్ మండల సమన్వయ కర్తగా రాధాకృష్ణ

మంగపేట: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకా రాధాకృష్ణను కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కర్తగా నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ శనివారం నియమకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క శుభాకాంక్షలు తెలుపుతూ రాధాకృష్ణకు పూలబోకేను అందజేశారు. తనకు అవకాశం కల్పించిన నాయకులకు రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

ఫీవర్ సర్వే



వెంకటాపురం(కె): మండల కేంద్రంలో ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో ఇంటింటి ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శివాపురం, జక్కులవారివీధి, నాయకులగూడెం వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ఇంట్లో ఎంత మంది సభ్యులు ఉంటున్నారు, వారి వివరాలతో పాటు జ్వర పీడితులు ఎవరైన ఉన్నారా అని సేకరిస్తున్నారు. మండలంలోని సబ్ సెంటర్ల పరిధిలో చిన్నారులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

చేయూత



కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన నారాయణ పొలం పనులకు పోయి కిందపడి కాలువిరిగి ఆస్పత్రి చికిత్స పొందుతున్నాడు. దీంతో నారాయణకు ముప్పనపల్లి సహయ నిధి గ్రూపు ఆధ్వర్యంలో అబ్బు సతీష్ శనివారం రూ.15వేల ఆర్థిక సాయాన్ని అందించారు. శ్రీధరి సుమన్, నరెడ్ల అశోక్, నామని రాజేష్, బుద్దె సత్యనారాయణ, కాటన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



వెంకటాపురం(ఎం): మండలంలోని రామాంజాపూర్ గ్రామానికి చెందిన మేకల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు మల్క రమేష్, బుర్ర సమ్మయ్య పరామర్శించారు. మల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. నాయకులు కూరెళ్ల రామాచారి, మాడుగుల రమేష్, జగన్‌మోహన్‌రావు, రాంమోహన్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం


మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

మొగుళ్లపల్లి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్, ఇస్సిపేట, పాత ఇస్సిపేట, చింతలపల్లి, మేదరమెట్ల, అంకుషాపూర్, పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి, పెద్ద కోమటిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులకు ఉచితంగా 24గంటల నాణ్యమైన విద్యుత్, రైతు బంధు ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తిచేసుకుని మళ్లీ ఎన్నికలకు వచ్చామన్నారు. ప్రస్తుతం మేనిఫెస్టోలోని ప్రతి పథకాన్ని గడపగడపు తిరిగి ప్రజలకి కార్యకర్తలు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం


రేగొండ: పార్టీలో చేరిన వారితో గండ్ర సత్యనారాయణరావు

రేగొండ(కొత్తపల్లిగోరి): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో రెండు మండలాల పరిధిలోని కొత్తపల్లిగోరి, దామరంచపల్లి, తిరుమలగిరి, దమ్మన్నపేట, పానగల్లు, దుంపిల్లపల్లి, కనిపర్తి, లింగాల, జూబ్లీనగర్ గ్రామాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సత్యనారాయణరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతోప్రజలకు న్యాయం జరుగుతుందని, అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సయ్య,నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, సూదనబోయిన ఓంప్రకాష్, మేకల భిక్షపతి, సుదర్శన్, ప్రేమాజీ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ కూర వెంకటరాజిరెడ్డితో పాటు, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియజక వర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, దాసారపు సదానందం, మాదం కొమురయ్య, తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి: బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని అమ్మగార్డెన్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలునేని లింగారవు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, టౌన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

నవాబుపేట సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

చిట్యాల: మండలంలోని నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొగుళ్లపల్లి మండలంలోని అమ్మ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశ ంలో సత్యనారాయణరావు పార్టీలోకి ఆహ్వానించారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుతో పాటు, పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు బలంతుల శ్రీలత, కౌన్సిలర్లు రజిత శ్రీను, ముంజాల రవీందర్, నాయకులు తిరుపతి, కర్ణాకర్, సారమ్మ, హరీష్, భద్రయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న రత్నం

భూపాలపల్లి అర్బన్: కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు, గిరిజనుల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని డీహెచ్‌పీహెచ్‌ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి రత్నం ఆరోపించారు. శనివారం స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రత్నం హాజరై మాట్లాడారు. డిసెంబర్ 4న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు ఇతర పేదలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, మరాఠీ కాంతారావు, పెద్దమాముల సంధ్య, పొన్నగంటి లావణ్య, కన్నూరి సప్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి రక్షణ కల్పించాలని ధర్నా


ధర్నా చేస్తున్న గుర్రంపేట గ్రామస్తులు

భూపాలపల్లి రూరల్: కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్టు ఓసీ-త్రీలో పేల్చే బాంబ్ బ్లాస్టింగ్‌ల నుంచి భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామానికి ఇబ్బందులు రాకుండా చూడాలని రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ.. గ్రామస్తులు శనివారం ఓసీ-3లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల జరిగే ఇబ్బందుల గురించి ప్రతిసారి సింగరేణి జీఎంకు, కలెక్టర్ గారికి ఇతర అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోక పోవడంతో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి అధికారులు, వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఆ తర్వాత పీఓ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో గ్రామానికి వచ్చి బ్లాస్టింగ్ తీవ్రతను మెజర్మెంట్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దూడపాక రాకేష్, అరవింద్, కమలాకర్, శ్రీకాంత్ రామచందర్, శ్రీను, మధు, రవి, శంకర్, స్వామి పాల్గొన్నారు.

కొమురం భీం పోరాటంతోనే రిజర్వేషన్లు

కన్నాయిగూడెం: కొమురం భీం పోరాటం చేయడంతోనే ఆదివాసీలు ప్రస్తుతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశ బాలకృష్ణ అన్నారు. మండలంలోని తుపాకులగూడెంలో పొడెం శోభన్ ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆనాడు రజాకార్లతో పోరాటం చేసి వీరమరణం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణరావు, గుండెబోయిన రఘుపతి, పులిశరాంబాబు, ఘణిత, సుజాత పాల్గొన్నారు.

మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజు


రాజుకు బాధ్యతలు అప్పగిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

కాటారం: కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజు నియమితులయ్యారు. మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి శనివారం నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన శ్రీధర్ బాబు, శ్రీనుబాబుతో పాటు మండల నాయకులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సురేష్

మహాముత్తారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంతో పాటు నేతకానిపల్లి, పోలంపల్లి గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీపతి సురేష్, నాయకులు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

‘ఆరు గ్యారంటీ’లను అమలు చేస్తాం..


గ్యారంటీ స్కీం కార్డులకు పూజ చేయిస్తున్న నాయకులు

కాటారం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పేర్కొన్నా ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామని ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం శనివారం నుంచి ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో, సబ్‌స్టేషన్‌పల్లిలోని మల్లన్న స్వామి ఆలయంలో కాంగ్రెస్ గ్యారంటీ స్కీం కార్డులకు ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గారెపల్లితో పాటు పలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ హామీలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నాయకులు కొట్టె శ్రీహరి, గద్దె సమ్మిరెడ్డి, చీమల రాజు, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, కొట్టె ప్రభాకర్, ఆంగోతు సుగుణ, కుంభం స్వప్నరెడ్డి, ఎలుబాక సుజాత, మాచెర్ల రాజు, మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఉచిత ప్రయాణం


ములుగు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలువుతుందని పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని బయ్యక్కపేటలో శనివారం రాత్రి గడపగడపకు గ్యారంటీ కార్డు కార్యక్రమానికి సీతక్క హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలవుతాయన్నారు. రెండు సార్లు బీఆర్‌ఎస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశమివ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి సబండ వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజఫర్‌హుస్సెన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కామారం(పీటీ) గ్రామపంచాయతీకి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు కొర్నెబెల్లి వీరేశం గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు. వీరేశం మృతి పార్టీకి తీరాని లోటన్నారు. మంచి నాయకుడికి కోల్పోయామన్నారు.

పరామర్శ

మండలంలోని పడిగాపూర్, ఎలుబాక, నార్లపూర్, బయ్యక్కపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కొలగాని బుచ్చమ్మ, కర్తీ అప్పారావు, ఎట్టి నాగేష్, చాప బుచ్చయ్య, బుర్ర కొమరమ్మ, చందా వెంకట్రావుల కుటుంబాలను నాయకులతో కలిసి సీతక్క శనివారం పరామర్శించారు. ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తండాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ములుగు: జిల్లా కేందలో కొత్తగూడ మండలానికి చెందిన ఎంపీటీసీతో పాటు పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేశారు. పార్టీలో చేరిన వారిక కండువాలు కప్పి ఎమ్మెల్యే సీతక్క ఆహ్వానించారు. కొత్తగూడ ఎంపీటీసీ 1 హలవతఖ సలికి సురేష్, పసువుల గట్టయ్య, రాయటెంకి ప్రభాకర్, దుర్గారం జంగా ఎల్లయ్య, చింతకాయల నర్సయ్య, రెగురి రాజ, చింతలపూడి నాగేందర్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి


మాట్లాడుతున్న మధు

మల్హర్: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి మంథని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. మండలంలోని తాడిచర్ల గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌లతో కలిసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అభివృద్ధి సంక్షేమమే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. తాము ఏనాడు అధికారం కోసం ఆరాటపడలేదని బడుగుబలహీన వర్గాల సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ఆర్థిక స్తోమత లేని పేద బిడ్డల ఉన్నత చదువులకు హైదరాబాద్‌లో ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, నాయకులు కోట రవి, మల్క ప్రకాశ్‌రావు, శ్రీనివాసరావు, తాజోద్దీన్, వాల యాదగిరిరావు, సర్పంచ్ సత్తయ్య, ఎంపీటీసీ కల్పన, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

కాటారం: ఎన్నికలు వస్తేనే మంథని ప్రాంత ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు గుర్తుకు వస్తారని డబ్బులతో మభ్య పెట్టాలని చూస్తున్న ఆ పార్టీ నాయకుల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్‌తో పాటు పుట్ట మధు పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు రెండు రోజుల ముందు ఊర్లలోకి వచ్చి డబ్బులు పంచి ప్రజలను అయోమయానికి గురి చేశారని ఆరోపించారు. ప్రస్తుతం శ్రీధర్‌బాబు, ఆయన తమ్ముడు కలిసి డబ్బుల సంచులతో గ్రామాలు తిరుగుతున్నారని డబ్బు ఆశ చూపి నాయకులను కొంటున్నారని విమర్శించారు. అధికారం, పదవులు, కుర్చీలు మాత్రమే వారికి అవసరం అని ప్రజల కష్టాలు, కన్నీళ్లు వారికి అవసరం లేదని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, కర్రు నాగయ్య, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, తోట రాధమ్మ, భూపెల్లి రాజు, రాజబాబు, సద్వలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి


వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న పోలీసులు

గోవిందరావుపేట: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని 5వ బీన్ టీఎస్ఎస్‌పీ (ఐఆర్) కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జెడ్పీ మాడల్ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాడెంట్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ విజయ్, ఆర్ఎస్సైలు రాకేష్‌గౌడ్, రాజు, రాజ్‌నారాయణ పాల్గొన్నారు.